ప్రజాశక్తి

సోమవారం 11 మార్చి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

పొంచి ఉన్న ముప్పు

- కృష్ణాజిల్లాలో వాల్టా చట్టం ఉల్లంఘన
- కృష్ణానదిలో విచ్చలవిడిగా ఇసుక, బుసక తవ్వకాలు
- నదీతీరంలో అడుగంటుతున్న భూగర్భ జలాలు
- నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల గుర్తింపునకు త్వరలో సర్వే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి కృష్ణానదిలో విచ్చలవిడిగా ఇసుక, బుసక తవ్వకాలు జరపడం పరిసర ప్రాంతాలకు ముప్పుగా మారుతోంది. నదీ గర్భంలో అధికంగా బుసక, ఇసుక తవ్వకాలతో పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయి. సముద్రపు ఉప్పు నీరు భూగర్భంలోకి చొచ్చుకు వచ్చే ప్రమాదం ఉంటుంది. నదీ పాయల్లో నీటి ప్రవాహ దిశలు మారి తీరం కోతకు గురవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వాల్టా చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకు వచ్చాయి. ఈ చట్టాన్ని ఉల్లంఘించడంతో ఇసుక బుసక తవ్వకాలతో జిల్లా సగటుకన్నా నదీ పరివాహక ప్రాంతంలో భూగర్భజల మట్టం అడుగుకి వెళ్లింది. పరీవాహక ప్రాంతాల్లో పలు చోట్ల నదిలో ప్రవాహ మార్గాలు మారాయి.

... పూర్తి కథనం 6లో



వారం రోజుల క్రితం తోట్లవల్లూరు మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీలు



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

అవకాశవాదులను ఓడించండి

- వామపక్ష, లౌకికపార్టీలను గెలిపించండి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు


ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్రంలోని బిజెపిని బలపరుస్తున్న అవకాశవాదులను రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల కోసం పని చేసే వామపక్ష, లౌకికపార్టీలను గెలిపించాలని కోరారు. ఆదివారం అజిత్‌సింగ్‌నగర్‌లో సిపిఎం నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సెంటర్ల వద్ద బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో జతకట్టిన పార్టీలు ద్రోహులుగానే మిగిలిపోతాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే బిజెపి మోడీని బలపరుస్తున్నామని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని దగా చేసిందని చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి నమ్మకద్రోహం చేసిందన్నారు. చెంబుడు నీళ్ల గుప్పెడు మట్టి తెచ్చి అమరావతికి నిధులు ఇవ్వకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టిందని విమర్శించారు. కేంద్ర మద్దతు ఉంటే నిధులు వస్తాయని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. రాష్ట్రం కోసం ఆత్మగౌరవంతో పోరాడాల్సింది పోయి టిడిపి, జనసేన లొంగిపోవడం సరికాదన్నారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. వైసిపి ఐదేళ్లుగా రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి కేంద్రంతో జత కట్టిందని, (మిగతా 6లో)

జెజెఎం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు

ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వెంకటరమణ





ప్రజాశక్తి-విజయవాడ

ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన మంచినీటిని కుళాయి ద్వారా అందించడమే జల జీవన్ మిషన్ (జెజెఎం) ముఖ్య ఉద్దేశమని, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ (ఆర్‌డబ్ల్యుఎస్) ఎన్‌టిఆర్ జిల్లా ఎస్ఇ డి.వెంకటరమణ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జెజెఎం స్కీమ్‌ను అమలు చేస్తున్నట్లు తెలపారు. ప్రతి పంచాయతీ పరిధిలోని అన్ని కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని కుళాయిల ద్వారా సరఫరా చేయడానికి గ్రామస్తులే కమిటీలుగా ఏర్పడి (కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టమ్-ఎస్‌హెచ్‌జి) పథకాన్ని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో జెజెఎం స్కీమ్ పనుల పురోగతి, నిధుల లభ్యత తదితర అంశాలను ఆయన 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: జల జీవన్ మిషన్ (జెజెఎం) ముఖ్య ఉద్దేశం ఏమిటి?

జవాబు: ప్రతి ఇంటికీ నీటి కుళాయి ద్వారా శుద్ధి చేసిన మంచినీటిని సరఫరా చేయాలి. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా సగటు మనిషికి ప్రతి రోజూ కూడా 55 లీటర్ల చొప్పున మంచినీటిని ఇవ్వాలి. మంచినీటి సరఫరా బాధ్యతలను నిర్వహణ కూడా ఆ గ్రామ కమిటీలే చూడాల్సి ఉంటుంది.

ప్రశ్న: కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టమ్ (సిసివి) ద్వారా జిల్లాలో ఎన్ని గ్రూపులు ఫామ్ చేశారు? వాటి పనితీరును వివరించగలరు?

జెజెఎం స్కీమ్ వర్క్సును గతంలో కాంట్రాక్టర్లు చేయించే వారు. కానీ బిల్లులు సరిగా అందడం లేదనో...పని ఒత్తిడి...ఇతర కారణాల వల్ల కాంట్రాక్టర్లు పనులు చేయించడం కష్టంగా ఉండేది. వారు విముఖంగా కూడా ఉండేారు. దీంతో కొన్ని గ్రామాల్లో స్కీమ్‌కు సంబంధించిన వర్క్స్ కూడా కుంటుపడే పరిస్థితుల్లో ఎలాగైనా పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక సంఘాలు) గ్రూపుల ద్వారా ఈ స్కీమ్‌ను పూర్తి చేయించాలని ప్రభుత్వాలు స్కీమ్ విధానంలో మార్పులు చేసి, గత మూడు మాసాల నుంచి జిల్లా వ్యాప్తంగా 624 గ్రూపుల ద్వారా, ఎక్కడికక్కడ అకౌంట్లు ఓపెన్ చేసి, ఊరిలో ఎంత పైపులు వేయాలి, వాటి లెంత్ ఎంత వేయాలనే ఎస్టిమేషన్లు అన్నీ కూడా ఎస్‌హెచ్‌జి గ్రూపుల మధ్యనే నడుస్తుంటుంది. మంచినీటి పైపుల దగ్గర నుంచి ట్యాప్‌లు, అన్ని రకాల మెటీరియల్స్ మొత్తం కూడా కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ఈ స్కీమ్ ఎప్పుడు వచ్చింది?

జలజీవన్ మిషన్ స్కీమ్ ద్వారా 2019లోనే జిల్లాలో పనులు ప్రారంభించడం జరిగింది.

ప్రశ్న: స్కీమ్‌ను పూర్తి చేసేందుకు నిధుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంతెంత ?

వ్యయం చేసే నిధుల్లో కేంద్రం వాటా 50 శాతం, అలాగే రాష్ట్రం వాటా కూడా 50 శాతం ఉంటుంది. అయితే స్కీమ్‌కు సంబంధించి ఎంతైతే ఖర్చు చేస్తారో...అలాగే గ్రామాల్లో వాటర్ నిర్వహణకయ్యే వ్యయాన్ని గ్రామాల ప్రజల నుంచే సెస్‌ల రూపంలో గ్రామ కమిటీల ద్వారా వసూలు చేయాల్సి ఉంటుంది.

ప్రశ్న: ప్రాజెక్టు వ్యయం ఎంత?

జిఒ -1, 2 ప్రకారం రూ.397.79 కోట్లు. అలాగే చేయాల్సిన వర్క్స్ మొత్తం 1090. వీటిల్లో రూ.79.47 కోట్ల అంచనా విలువ కల్గిన 173 వర్క్స్ ఇప్పటి వరకు పూర్తయ్యాయి.

ప్రశ్న: స్కీమ్‌ను ఎప్పటిలోగా పూర్తి చేయాల్సి ఉంది?

ఈ స్కీమ్‌ను 2024 మార్చి చివరి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. ప్రస్తుత పనుల పరిస్థితిని బట్టి మరో ఏడాది కాలం ప్రభుత్వం పొడిగించే పరిస్థితి లేకపోలేదు.

ప్రశ్న: కమ్యూనిటీ కాంట్రాక్ట్ గ్రూపులెన్ని, వాటికి కేటాయించిన పనుల విలువ ఎంత?

జిఒనెంబర్ 56, 918 ప్రకారం 636 కమ్యూనిటీ కాంట్రాక్ట్ గ్రూపులకు రూ.220 కోట్ల అంచనా విలువ కల్గిన (మిగతా 6లో)

ఒపిఎస్‌ను పునరుద్ధరించే వారికే ఓటు: యుటిఎఫ్

ప్రజాశక్తి- నందిగామ : యుటిఎఫ్ రాష్ట్ర సంఘం రూపొందించిన ఓట్ ఫర్ ఓపియస్ బుక్‌లెట్‌ను ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ యుటిఎఫ్‌కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మేరకు జిల్లా కార్యదర్శి బి.రమణయ్య ప్రకటనలో తెలిపారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య మాట్లాడుతూ ఎవరైతే పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తారని హామీ ఇస్తారో వారికి మాత్రమే వచ్చే ఏప్రిల్ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మా ఉద్యోగుల ఓటు ఉంటుందని ఆయన తెలిపారు. ఇప్పటికే మన రాష్ట్రంలో వామపక్షాలు సిపిఎం, సిపిఐ పార్టీలు కాంగ్రెస్ పార్టీ కూడా పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తామని చెప్పి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. టిడిపి, జనసేన, బిజెపిలు పాత పెన్షన్ విషయంలో వారి వైఖరి స్పష్టం చేస్తూ మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా ఉద్యోగుల ఓటు ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని రాజకీయ పార్టీలకు బుద్ధి చెపుతాం అని సుందరయ్య అని చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీ నివేదిక వచ్చే లోపు ఉద్యోగులకి ఆనవాయితీ ప్రకారం 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సి సిఫార్సుల అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి బి.రమణయ్య మాట్లాడుతూ జిల్లాలో చైల్డ్ కేర్ లీవ్ మంజూరు విషయంలో డి.డి.ఒలు మంజూరు



నందిగామలో ఓట్ పర్ ఒపిఎస్‌లి బుక్ లెట్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

చేయకుండా ప్రతి విషయంలో జిల్లా అధికారులను సంప్రదించండి అని చెప్పడాన్ని తప్పుబట్టారు. జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, హెచ్.ఎం పోస్టులు పదోన్నతులు ఇచ్చి భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, జిల్లా సహాధ్యక్షులు ఎం.కష్ణయ్య జిల్లా కార్యదర్శులు బి.రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ జె.గంగరాజు, నందిగామ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.వి.ఎస్.ఎన్.బెనర్జీ, సిహెచ్.నరసింహారావు, చందర్ల పాడు నాయకులు బి.శ్రీనివాస నాయక్ పూర్వ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ, జి.జక్కనాచారి, టి.వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.



నేడు హైవే బస్టాండు ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్య పేటలో నిర్మించిన హైవే బస్టాండ్‌ను సోమ వారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని ఉదయ భాను ప్రారం భించను న్నారు. రూ.కోటితో నిర్మించిన హైవే బస్టాండును ఆయన పరిశీలించారు. కొన్ని బస్సులు జగ్గయ్యపేట పట్టణంలోకి రాకుండా హైవేపై వెళ్తుండటంతో ప్రయాణికులు కోదాడ వరకు వెళ్ళి అక్కడ్నుంచి హైదరాబాద్‌కు ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ప్రయాణ భారం అధికమవుతోంది. ఇప్పట్నుంచి విజయవాడ – హైదరాబాద్ వెళ్ళే ప్రతి సర్వీసు బస్సు ఈ హైవే బస్టాండు వద్ద ఆగుతుంది. దీంతో జగ్గయ్యపేట పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. త్వరలో ఎలక్ట్రిక్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తుండటంతో ఈ హైవే బస్టాండు వద్ద ఛార్జింగ్ పాయింటును ఏర్పాటు చేయనున్నారు. ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి. ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులకు ఈ బస్టాండు వరంగా మారబోతోంది. ముఖ్య అతిథిగా ఏపీయస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు, విశిష్ట అతిథులుగా హోం మంత్రి తానేటి వనిత, రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ కేశినేని శ్రీనివాస్, తలశిల రఘురాం తదితరులు హాజరుకానున్నారు.



మాట్లాడుతున్న పిల్లి నరసింహారావు

కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ విసన్నపేట మండలం జనరల్ బాడీ సమావేశం సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి నరసింహారావు మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే తెరిపించాలని కార్మికులకు పరిహారపు బకాయిలు వెంటనే చెల్లించాలని ఇసుకను ఉచితంగా ఇచ్చి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఎవరైతే భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటారో వాళ్లకు మాత్రమే మద్దతు ఇవ్వాలని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు చట్టం కోసం 1956 నుండి 1996 వరకు సుదీర్ఘ పోరాటం చేయగా ఈ చట్టాన్ని సాధించామని 2009 నుండి అమల్లోకి వచ్చిందని ఈ చట్టాన్ని ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని కార్మిక సంక్షేమ బోర్డును వెంటనే పునఃప్రారంభించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అప్పారావు మండల సిఐటియు కార్యదర్శి ఎస్‌కె బాషా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు సెక్రెటరీ పోతురాజు శ్రీనివాసరావు గంజిని బోయిన రాము రెడ్డిగూడెం మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు మురళీకష్ణ రాజేష్ సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వత్సవాయి, జగ్గయ్యపేట : మండల కేంద్రమైన వత్సవాయిలో వైసిపిని వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పాపగంటి తిరుపతిరావు, గద్దల తిరుపతిరావు, తదితరులు చేరారు. తాతయ్య మాట్లాడుతూ టిడిపి తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కనతాల రామకష్ణ గారు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్టూరి రమేష్, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని బలుసుపాడు రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, గురుకుల గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఆదివారం 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పరీక్షకు హాజరవ్వగా వారిని సిబ్బంది క్షుణ్ణంగా పరీక్షించి పరీక్ష హాల్లోకి పంపించారు. ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు.



కరపత్రాలు ఇస్తున్న కొలికపూడి

హరిజనవాడలో ‘భవిష్యత్తుకు గ్యారెంటీ’

ప్రజాశక్తి విసన్నపేట : విస్సన్నపేటలోని స్థానిక హరిజనవాడలో గడపగడపకూ టిడిపి కార్యక్రమంలో భాగంగా బాబు సూరి భవిష్యత్తు గ్యారెంటీతో సూపర్ సిక్స్ పథకాలు ప్రతి గడ పలో ప్రతి ఒక్క ఓటర్‌ని కలిసి పథకాలను వివ రిస్తూ తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ కొలికిపూడి శ్రీనివాస్ ప్రచారం చేస్తున్నారు.

కొత్తపేట పోలీస్‌స్టేషన్ నిర్మించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట పోలీస్ స్టేషన్ నిర్మించి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. 2021 నవంబర్ 29న అప్పటి హోమ్ శాఖ మంత్రి మేకతోటి సుచరిత శంకుస్థాపన చేసి రెండున్నర సంవత్స రాలు అవుతుందన్నారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ ప్రాంతాన్ని సిపిఐ నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. నిధులు కేటాయించి పోలీస్‌స్టేషన్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు.

టిడిపి హయాంలోనే బిసిల అభ్యున్నతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జగ్గయ్యపేట నియోజకవర్గ బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సభా కార్యక్రమానికి ముందు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి శుభమస్తు కల్యాణ మండపం వరకు బిసి సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు, బీసీ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హాయంలోనే బీసీలు అన్ని విధాల అభివృద్ధి చెందారని అన్నారు. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు 125



జగ్గయ్యపేటలో మాట్లాడుతుఉన్న నెట్టెం శ్రీ రఘురాం

కులాలకు ఆర్థిక సాయం టిడిపి ప్రభుత్వంలో అందిందన్నారు. 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు వైసిపి ప్రభుత్వం రాగానే 24 శాతానికి తగ్గించారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను రద్దు చేశారన్నారు కనీసం బీసీ భవనాలను కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. బీసీలకు ఏం చేశారని వైసీపీ నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామా తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

పేదల కోసం పాటుపడిన రంగా : కొలికపూడి

తిరువూరు : టిడిపి, జనసేనాకు సంబంధించిన కాపు సామాజికవర్గ ఆత్మీయ సమావేశం తిరువూరు మండలం లక్ష్మీపురంలోని మను గార్డెన్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయాల్లోకి వచ్చిన రంగా కులం, మత, వర్గ విభేధాలకు తావు లేకుండా బడుగు, బలహీన వర్గాల కోసం బహుజన సమాజాన్ని స్థాపించిన నాయకుడు వంగవీటి రంగా అని గుర్తు చేసుకున్నారు. పవన్ కళ్యాణ్ రాజకీయ వేత్త కాదని, ఆయన ఓ



తిరువూరులో మాట్లాడుతున్న కొలికపూడి శ్రీనివాసరావు

సంఘ సంస్కర్తన్నారు. తమ కూటమి అధికారంలోకి వచ్చాక విజయవాడలో 100 అడుగుల రంగా విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అభ్యర్థి కేసినేని శివనాద్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్.టి.ఆర్.జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నాం అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముఖ్య ప్రదేశాల్లో డి.సి.పి.లు అదిరాజ్ సింగ్ రానా, కె.శ్రీనివాసరావు, హరికృష్ణ పర్యవేక్షణలో విజయవాడ పశ్చిమ డివిజన్ ఎ.సి.పి పి.మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో బి కాలనీ ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వద్ద నుండి కొండపల్లి రైల్వేస్టేషన్ వరకు సుమారు 120 మంది సివిల్, ఎ.ఆర్.పారామిలటరీ బలగాలు వారితో ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, నిర్భయంగా భయపక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసు వారు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడులో పోలీసుల భారీ కవాతు

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని, పెద్దాపురం, అల్లూరు జుజ్జూరు గ్రామాల్లో ఎసిపి రవికిరణ్ ఆదేశాల మేరకు సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మహాలక్ష్మినుడు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలకు తాము అండగా ఉంటామని తెలిపేందుకే కవాతు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో ఐదు సమస్యాత్మక గ్రామాలను గుర్తించామన్నారు. ఓటర్లను ప్రలోభ పెడుతూ భయపెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.



వీరులపాడులో



ఇబ్రహీంపట్నంలో



కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పలు గ్రామాల్లో పోలీసు బలగాలు కవాతును ఆదివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ ఆదేశాల మేరకు గుడివాడ డి.ఎస్.పి పి. శ్రీకాంత్ పర్యవేక్షణలో గుడ్లవల్లేరు మండలంలోని సమ స్యాత్మక గ్రామాలైన డోకి పర్రు, పెసరమిల్లి, కౌతరం, వడ్లమన్నాడు, విన్నకోట, పురిటిపాడు, చింతలగుంట మొదలగు గ్రామాలలో సిఏపిఎఫ్ (సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్) బలగాలతో రాబోవు ఎన్నికల దష్ట్యా గ్రామాలలో ఏ విధమైన గొడవలు జరగకుండా పరిశీలన నిమిత్తం ముందస్తు భాగంగా కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ సిఐ ఏసుబాబు, గుడ్లవల్లేరు ఎస్సై జి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లేశ్వరరావు నియామకం పట్ల హర్షం

ప్రజాశక్తి-గుడివాడ : బిసి నాయకుడిగా గుడివాడ నియోజకవర్గంలో అనేక సేవలను అందించిన రావులకొల్లు మల్లేశ్వరరావును రాష్ట్ర బిసి సంఘం గౌర్వ అధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆదివారం అయన స్వగృహంలో పలువురు బిసి సంఘ నాయకులు పూల మాలలు, దుశాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దారం నరసింహరావు మాట్లాడుతూ బిసిల అభ్యునత కోసం కృషి చేసిన నాయకుడికి సరైన గుర్తింపు నిచ్చే పదవి రావడం, అయన మరీన్ని పదవులు అదురోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు అగస్తి ఆదివిష్ణు, దొండపాటి వెంకటకృష్ణారావు, బండారు రాధకృష్ణ, నెరుసు శ్రీనివాసరావు, బోయిన సోమశేఖర్, చింతలూరి సత్యనారయణ, తానా రాధ, శ్రీను, ఆర్‌విఎల్ నరసింహరావు, సత్యనారయణ, నవీన్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాలులో సోమవారం ఉదయం 10 గంటల 30 నిముసాల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహి స్తామని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : క్రీడారంగం లో సత్తా కలిగిన క్రీడాకారులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని గన్నవరం యంపిపి అనగాని రవి అన్నారు. గత మూడు రోజు లుగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గన్నవరం వాలీబాల్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి పోటీల బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ముక్తే శ్వరరావు అధ్యక్షత వహించారు. అనగాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గన్నవరం ప్రాంతంలో శాసన సభ్యులు వంశీ ప్రోత్సాహం తో స్టేడియం నిర్మాణం చేపట్టెందుకు శ్రీకారం చుడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ డి.యస్.పి గుప్తా, వాలీబాల్ క్లబ్ అధ్యక్షులు కే. వి.ఆర్ కిషోర్ గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, క్లబ్ ఉపాధ్యక్షులు రామారావు, కార్యదర్శి బాలకష్ణ, కోశాధికారి రవి ప్రకాష్, కార్య నిర్వాహక కార్యదర్శి రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు. కాగా పోటీలలో ప్రధమ స్థానం సాధించిన గన్నవరం జట్టు, ద్వితీయ స్థానము ఎయిర్ పోర్ట్ జట్టు, హెచ్. సి.యల్ జట్టు, తతీయ కొండపావులూరు చతుర్ధ స్థానం సాధించిన క్రీడాకారులకు అనగాని రవి ట్రోఫీలు పతకాలు అందజేశారు.



ట్రోఫీలు అందజేస్తున్న ఎంపీపీ అనగాని

పలుచోట్ల చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981-83 సంవత్సరాలలో విద్యనుభ్య సించిన వారు చైల్డ్ హుడ్ గ్రూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో అవనిగడ్డ పులిగడ్డ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆదివారం కోర్టు సెంటర్ లోని సంస్థ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ గంగాధర్ రిబ్బన్ కత్తిరించి చలివేంద్రం ప్రారంభించగా పులిగడ్డలోని చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని డిఎస్పి పి మురళీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారిలకు డిఎస్పీ చేతుల మీదుగా మజ్జిగ పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్, సేవా సంస్థ అధ్యక్షులు భక్తి శ్రీనివాసరావు సతి సమేతంగా పాల్గొనగా సంస్థ సెక్రెటరీ దివి లీలా కష్ణ జాయింట్ సెక్రెటరీ అలపర్తి గోపాలకష్ణ సమస్త సభ్యులు సామర్ల మల్లికార్జున రావు, మోపిదేవి శ్రీనివాసరావు, బండే శ్రీనివాసరావు, అన్నపురెడ్డి కష్ణ, డాక్టర్ కష్ణమోహన్ ప్రసాద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



పులిగడ్డ చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎస్పి

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అవనిగడ్డ : భారత్ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతిని అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గాంధీ క్షేత్రంలోని టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, పార్టీ నాయకులు బండే రాఘవ, కూనపరెడ్డి చంద్రశేఖర్, బచ్చు రఘునాథ్, గంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు కూరాకుల ప్రసాద్, ఎలవర్తి చిన్న, కంచర్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నాగాయ లంకలోని బోసు విగ్రహం సెంటర్లో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు నాగిడి ఆదిలక్ష్మి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, బీసీ నాయకులు కర్రీ కష్ణమూర్తి, నాగిడి పోతురాజు, ఉప్పల మురళి పాల్గొన్నారు

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంకలో చైల్డ్ రక్ష ప్రాజెక్ట్ వారు ఏర్పాటుచేసిన అనాధ పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు కలిగిన వారికి దాతల సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదివాడ వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ వీధి సమస్యకు పూర్తిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాల గోవర్ధన్, బిజెపి నాయకురాలు భోగాది రమాదేవి, నాగాయలంక రెడ్ క్రాస్ చైర్మన్ బోగాది శివ విష్ణు, పాపారావు, టిడిపి నాయకులు మండవ బాలవర్ధిరావు పాల్గొన్నారు.



వ్యాధిగ్రస్తులు అనాధలకు
న్యూట్రిషన్ ఫుడ్ అందజేస్తున్న మాదివాడ వెంకటకృష్ణ

కన్నులపండువగా రథోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయ లంక మండలం సంగమేశ్వరం లో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి రథోత్స వంలో టిడిపి నాయకులు మండలి బుద్ధప్రసాద్ అల్లుడు అశ్విని కుమార్ కష్ణ ప్రభ దంపతులు పాల్గొన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలో రథోత్సవం ఆదివారం కన్నుల పండుగ జరిగింది. కళ్యాణో త్సవం పూర్తి చేసుకున్న అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకి ఉత్సవం నిర్వహించారు. అనంతరం రథోత్సవం జరిపారు. శీలం అశ్విని కుమార్ కష్ణ ప్రభ దంప తులు పల్లకి సేవలో కూడా పాలుపంచుకున్నారు.



మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండలం నాలి గ్రామం సమీపంలో ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై నాలి గ్రామానికి చెందిన కొప్పనాతి మల్లె కృష్ణ మృతి చెందినట్లు ఎస్సై సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం నాలి గ్రామానికి చెందిన ఇరువురి యువకులు ద్విచక్ర వాహనంపై సంగమేశ్వరం వెళ్లి అక్కడ మహాశివరాత్రి రథోత్సవంలో పాల్గొని తిరిగి అదే పల్సర్ బైక్ పై అతివేగంగా వస్తుండగా నాలి సమీపంలోని వీరస్వామి తూములు మలుపు వద్ద వాహనం అదుపుతప్పి పడిపోవడంతో కోపనాతి మురళీకృష్ణ తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మతి చెందాడు. మరో యువకుడు గోపి గాయాలకు గురయ్యాడు. ఇతనిని మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ఈ మేరకు నాగాలాంక ఎస్ ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



యువకుడిని పరామర్శిస్తున్న కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ

యువకుడిపై దాడి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం పోతేపల్లి పంచాయితీ ఉల్లిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఈడే యశ్వంత్ పై వైసీపీ నేత పేర్ని కిట్టు అనుచరులు శనివారం రాత్రిదాడి చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామంలో ఏర్పాటు చేసిన వైసీపీ బ్యానర్లు చించాడన్న అనుమానంతో పేర్ని కిట్టు అనుచరులైన పత్తి పవన్ మరికొంత మంది రెండు కార్లలో వచ్చి ఇంట్లో ఉన్న తమ కొడుకుని తీసుకువెళ్లి దాడి చేశారని బాధితుని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన నాయకులు బండి రామకష్ణ, మాదివాడ రాము తాలూకా పోలీస్ స్టేషన్ కు వెళ్లి బాధుతుని పరామర్శించారు. .దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోకపోతే రాస్తారోకో నిర్వహిస్తామని ఈ దాడిని కొల్లు రవీంద్ర తీవ్రంగా ఖండించారు. బాధితుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం స్వాధీనం



ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం పులి రామారావు నగర్‌లో బెల్ట్ షాప్‌లపై దాడులు నిర్వ హించి నలు గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 27 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసు కున్నట్లు కంకిపాడు ఎస్సై సందీప్ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారి వద్ద నుంచి 27 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని, వీరిపై ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

నేటి నుంచి సూత్రా సమ్మర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సూత్రా ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో విజయవాడ లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో మార్చి 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు సమ్మర్ సేల్ పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సూత్ర ప్రతినిధి రాజేష్ తెలిపారు. సూత్రా అనేది ఒక ఎగ్జిబిషన్ ఫ్యాషన్ ప్రపంచం అని ఇది ఉత్తమ ఫ్యాషన్స్ కలయికలను అందిస్తుందన్నారు. 11వ తేదీ నుంచి రెండు రోజుల పాటు జరగనున్న సూత్రా ఎగ్జిబిషన్‌లో దుస్తులు, గౌన్లు, చీరలు, గృహ అలంకరణ వస్తువులు, కాస్మెటిక్స్, పాదరక్షలు, ఉపకరణాలు వగైరా మరెన్నో విభిన్న డిజైనర్ ఉత్పత్తులను ప్రదర్శిస్తామన్నారు. విజయవాడలోని తమ ఖాతాదారులు కోసం భారతీయత నిండిన అంతర్జాతీయ ఫ్యాషన్లను కలగలిపి ఈ ఎగ్జిబిషన్ ద్వారా అందిస్తామన్నారు. ఈ సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ నందు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 40కి పైగా ఎక్కువ మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ కళాకారులు తమ ప్రతిభతో రూపొందించిన వస్త్రాలు వస్తువులు అన్నింటిని ఒకేచోట సూత్రా ఎగ్జిబిషన్ అందుబాటులోనికి తెస్తుందన్నారు. రిషాట్ కలెక్షన్స్, బీ జెడ్ క్రియేషన్స్, ఆర్‌కే కలెక్షన్, మహాలక్ష్మి జ్యూయలర్స్, మాసిమో ఫ్యాషన్ ఉత్పత్తులు, కప్వీ హేండ్ లూమ్, సరోజ్ ఫ్యాషన్, లక్ష్మి హెూమ్ ఫ్యాబ్రిక్స్ సంస్థలు, ముంబాయి, కోల్ కతా, ఢిల్లీ, నాగపూర్, బనారస్, ఉజ్జయిని, భోపాల్, బెంగుళూరు మొదలైన అనేక నగరాల నుండి నూతన వినూత్నమైన ప్రత్యేక కలెక్షన్లు ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు.

దుర్గగుడి ఘాట్ రోడ్డులో తప్పిన ప్రమాదం



ప్రమాదానికి గురైన ఫైర్ ఇంజన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి కొండమీద కొద్దిపాటి మంటలు ఆదివారం చెల రేగాయి. సమా చారం అందుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది కొండపైకి వెళ్లి ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు. ఇంతలో ఫైరింజన్ బ్రేక్ ఫెయిల్ అయ్యిది. డ్రైవర్ అప్రమత్తంగా ఉండి వెంటనే స్టీరింగ్‌ని కొండ వైపు తిప్పడంతో ప్రమాదం తప్పిందని, ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని దుర్గగుడి అధికారులు తెలిపారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బుద్దా వెంకన్న


ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గం 41 వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ షేక్ కరీముల్లా అనారోగ్య నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయం టిడిపి మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌ఛార్జి ఆదివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, గుండు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



మహిళా పోలీసులకు సత్కారం

పజాశక్తి - వన్‌టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ సిఐ గణేష్ మహిళా పోలీసులకు ఫాస్ట్ ట్రాక్ వాచీలు, చీరలను ఆదివారం స్వయంగా అందజేసి, సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించాలని తెలిపారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దీవించబడతారని, ఈ సందర్భంగా సిఐ గణేష్ తెలిపారు.

సావిత్రి బాయ్ పూలే సేవలు మరువలేనివి



సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - భవానీ పురం : మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రి బాయ్ పూలే సేవలు మరువలేనివని ఎపిపిటిడి బిసి నాయకుడు ఎస్.పి శేషగిరిరావు అన్నారు. ఎపి పిటిడి (ఆర్టీసి) బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పి శేషగిరిరావు ఆధ్వర్యంలో ఆదివారం భవానీపురం సంఘ కార్యాలయంలో భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయుని, సంఘసంస్కర్త, బలహీన వర్గాల మహిళల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి శేషగిరిరావు మాట్లాడుతూ ఆనాటి బలహీన, నిమ్న వర్గాల సామాజిక అసమాన పరిస్థితులు ఎదుర్కోవడానికి సతీసహగమన దురాచారాన్ని వ్యతిరేకుస్తూ వితంతు మహిళలకు పునర్వివాహాలు చేసిన మహానుభావురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పి.పార్వతి, ధనలక్ష్మి, ప్రమీల, ఎం. పార్వతి, యశోద, డి.అంకినీడు, పోతిన.రాంబాబు, పి.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, నరేష్ తదితరులు పాల్గొని వారికి నివాళులర్పించారు.

34వ డివిజన్‌లో ఆసిఫ్ పర్యటన



గడపగడపకూ కార్యక్రమంలో ఆసిఫ్, మేయర్, కార్పొరేటర్లు,

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ల పొత్తుల రాజకీయాన్ని చూసి ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందని ఎపి స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ ఆసిఫ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 54వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ ఆర్షాద్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ఆసిఫ్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి డివిజన్లో పర్యటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను. అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ దేశంలోనే చంద్రబాబు పవన్ కళ్యాణ్ అతిపెద్ద అవకాశవాదులు అని దుయ్యబట్టారు. ప్రత్యేకహోదా విశాఖ ఉక్కు అంశాలను చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీకి తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పిన బిజెపితో చంద్రబాబు ఎలా పొత్తు పెట్టుకుంటున్నాడని విమర్శించారు. టిడిపి, బిజెపి, జనసేనల పొత్తు రాష్ట్రానికి ప్రమాదకరమని వివరించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మైనార్టీ లందరూ ఏకతాటి మీదకు వచ్చారని కళ్ళ ముందు కట్టినట్టు కనపడుతుందని అన్నారు ఏపీ ఇండస్ట్రీలు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల జిల్లా వక్ఫ బోర్డు చైర్మన్. షేక్ గౌస్ మొహిద్దిన్. మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్. కార్పొరేటర్లు వై చలపతిరావు చైతన్య రెడ్డి ఎండి ఇర్ఫాన్, రాజేష్. మహాదేవ అప్పాజీ. ఆంజనేయరెడ్డి, కోటి రెడ్డి, కట్టా సత్తయ్య పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు



నాగదేవిని తల్లిని సన్మానించిన న్యూ జనరేషన్ సభ్యులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : చదువుతున్న సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతమైన ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ చదువుతూ టైంకి తింటూ నిద్రపోతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని డాక్టర్ కృష్ణ వశిష్ట విద్యార్థులకు సూచనలు చేశారు. న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో టెన్త్‌క్లాస్ విద్యార్థులను పరీక్షల్లో ప్రత్యేక శ్రద్ధ సారించి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని అన్నారు. వన్‌టౌన్‌లోని న్యూ జనరేషన్ కార్యాలయంలో ఆదివారం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తల్లి నాగదేవి, సోదరుడు కృష్ణ చైతన్య అతని సతీమణి కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినిలకు సహాయ సహకారాలు అందించి వారి లక్ష్యానికి ప్రాముఖ్యత ఇస్తానని తెలిపారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్‌కుమార్ వారి సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసించారు. అనంతరం లోకేశ్వరి పదో తరగతి పూర్తి చేసిన తర్వాత డాక్టర్ చదువులకు సహకరిస్తామని తెలిపారు. అనంతరం సంస్థ సభ్యులు డాక్టర్ తల్లి నాగదేవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రమ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

13న ఎల్ఐసి మెగా బిజినెస్ డే

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎల్ఐసిలో నూతన వ్యాపార అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించడంలో భాగంగా, 'నా ఎల్ఐసి – నాకు గర్వకారణం' అనే నినాదంతో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) మార్చి 13న 'మెగా బిజినెస్ డే'ను పాటించాలని దేశవ్యాప్తంగా పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్, సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ పేర్కొన్నారు. 'మెగా బిజినెస్ డే'ను జయప్రదం చేయడంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఏజెంట్ మిత్రులకు ఫోన్ చేసి నూతన వ్యాపారాన్ని సేకరించేలా ప్రోత్సహించడం, ఏజెంట్స్ మీటింగ్స్ నిర్వహించడం, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను నూతన పాలసీలు తీసుకునేలా సంప్రదించడం, గోడపత్రిక ఆవిష్కరణ, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని వివరించారు. ఎల్ఐసి ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ధనవద్ధి, జీవన్ ఉత్సవ్, జీవన్ కిరణ్, అమత్ బాల్, ఇండెక్స్ ప్లస్ వంటి నూతన పథకాలను గురించి ప్రజానీకంలో విస్తతంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. డివిజన్ నాయకులు, ఎన్.ఎమ్.కె.ప్రసాద్, ఎస్.కె.రహీముద్దీన్ మాట్లాడుతూ మచిలీపట్నం డివిజన్‌గా, 5000–పాలసీలను మార్చి 13వ తేదీ ఒక్క రోజులోనే సేకరించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నానికి పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు, ప్రజానీకం సహకారాన్ని అందించాలని కోరారు.



నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల


ప్రజాశక్తి - నందిగామ : తాగు నీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేశారు. రేపటి నుంచి పది రోజుల పాటు 3 టిఎంసిల నీటిని అధికారులు విడుదల చేశారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న సిఐ

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - తిరువూరు : త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు రౌడీషీటర్లపై నిఘా పెట్టారు. విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు తిరువూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీ షీటర్లకు సిఐ షేక్ అబ్దుల్ నబీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎన్నికల్లో ఎవరైనా నేరాలకు పాల్పడినా, గొడవలు, అల్లర్లు సష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినా కఠినమైన శిక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు

సావిత్రిబాయి పూలేకు నివాళి

ప్రజాశక్తి - విసన్నపేట : మండలంలో భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయని, సంఘ సంస్కర్త 'సావిత్రిబాయి పూలే' 127వ వర్ధంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలవేసి దళిత ఐక్య వేదిక సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఐక్యవేదిక అధ్యక్షులు, కొండా రాజకుమార్ ప్రధాన కార్యదర్శి, పెద్దలు గొర్రె లాజర్, పల్లెపాం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

తల్లులకు ఆరోగ్య పరీక్షలు

ప్రజాశక్తి - నందిగామ : ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో సిడిపిఓ భాగ్య రేణుక పర్యవేక్షణలో పోషణ పట్వాడి కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్లు కరుణ ఆధ్వర్యంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కేంద్రాల్లో గర్భవతులు బాలింతలు, బిపి, పలు రకాల రక్త పరీక్షలు చేశారు. చిన్నారులకు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు.



తల్లులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దశ్యం

గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానం

- డ్రైనేజీల్లో పారని మురుగునీరు
- దోమల ఉధృతితో ప్రజల ఇబ్బందులు



రోడ్డుపై చెత్త పోగులు



నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం, ప్రజా సమస్యలు ఎక్కడివి అక్కడే వున్నాయి. మేజర్ పంచాయతీల్లో ఈసమస్యలు తీవ్రంగా ఉండటంతో ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా బుద్ధవరం, ముస్తాబాద, గన్నవరం, కేసరపల్లి పంచాయతీ ప్రజలుచెత్త సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయిమురుగు వాసన వస్తుండటంతో పరిసర ప్రజలు నానా అగచాట్లకు గురవుతున్నారు. గన్నవరంలో ముస్లింపేట, దళితవాడ, శ్రీనగర్ కాలనీ, గౌడపేట, చెంచుల కాలనీ ఏరియాల్లో చెత్త ఎక్కడిదక్కడే అన్నట్లుగా ఉంటుందని జనాలు చెబుతున్నారు. పంచాయతీలో సిబ్బంది ఉన్నాచెత్తను శుభ్రం చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శిస్తున్నారు. బుద్ధవరం పంచాయతీ పరిధిలోని దావాజిగూడెం, పామర్తినగర్, రాజీవ్‌నగర్, సుబ్బారావుకాలనీలో చెత్త, మురుగు సమస్య తీవ్రంగా ఉంది. చెత్త పేరుకుపోవడంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాల్వల్లో పూడికలు తీసి చాలా కాలం అయ్యిందని ప్రజలు చెప్పారు. పంచాయతీలో నిధులు లేకపోవడంతో పని చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే వాదనుంది. డ్రైనేజీల్లో పూడికలు తీయడం లేదు. దీంతో ఎక్కడ మురుగు నీరు అక్కడే నిలిచిపోతుంది. సుబ్బారావు నగర్లో అపార్టుమెంట్లో వాడిన నీరంతా రోడ్డుపైకి వస్తుంది. ముగురు వాసన వెదజల్లడంతో నివాశితులు నానా అగచాట్లు పడుతున్నారు. కేసరపల్లి పరిధి లోని చెంచులకాలనీ, దుర్గాపురం, సుందరయ్యనగర్, దళితవాడ, వెంకటనరసింహపురంలో చెత్త సమస్య పరిష్కారం కావడం లేదు. రోడ్లపైనే చెత్త కుప్పలు పారేయడంతో దుర్వాసన వస్తుంది. మురుగు డ్రైనేజీలు పారకుండా నీరు నిలిచి పోతుంది. దోమలు ఉత్పత్తి చెంది జనాలపై దాడులు చేస్తున్నాయి. అధికారుల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని అంటున్నారు. పంచాయతీల్లో నిధులున్నా వాటిని డ్రా చేయడానికి వీల్లేకుండా ప్రభుత్వం ఆం క్షలు పెట్టడంతో అధికారులు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. వేసవిలో మం చినీటి సమస్య వస్తున్నా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. కొత్త బోర్లు వేం దామంటే చేతిలో చిల్లిగవ్వ లేదంటున్నారు. మండలంలోని 17 మైనర్ పంచా యతీల్లో చెత్త సమస్యతో పాటు పారిశుద్ధ సమస్య అధికంగా ఉంటుంది. అధికారులు ఏమీ చేయలేక నిస్సహత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి మార్గం చూపించాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.



రేపు బైక్ ర్యాలీలు : రైతు సంఘం

ప్రజాశక్తి-బంటుమిల్లి : ఢిల్లీలో గత కొన్ని రోజుల నుండి పోరాటం చేస్తున్న రైతు సంఘాలకు సంఘీభావం తెలియజేయటానికి రైతాంగ డిమాండులను కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను పరిష్కారం చేయాలని ఈ నెల 12వ తేదీన బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేస్తూ కరపత్రాలు పంచాలని నిర్ణయించినట్లు కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. బంటుమిల్లి మండలంలో గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు మలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ 12వ తేదీన తీసుకున్న బైక్ ర్యాలీని, 14వ తేదీన దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపును అన్ని మండలాల్లో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా కన్వీనర్ పర్చూరు ధనశ్రీ, సిఐటియు మండల నాయకులు మాజేటి శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సిఐటియు నాయకులు వంగల రాజాగ షమ్మి, రైతు సంఘం నాయకులు కంఠంనేని మురళీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, వత్తిదారుల సంఫుం నాయకులు పొదిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహల రుణాలు అన్ని మాఫీ చేస్తామని గుడివాడ నియోజవర్గ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం ఏలూరురోడ్డులోని టిడిపి ప్రజవేదిక కార్యా లయం నుండి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వ రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలిసి వెనిగండ్ల రాము టిడ్కో గృహల వద్దకు టిడిపి, జనసేన నాయకులతో కలిసి బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడలో 8912 మందికి టిడ్కో ఇల్లు నిర్మించిన ఘనత టిడిపిదే అన్నారు. 2018లోనే 3312 మందికి లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇళ్ల ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణా,రూరల్ మండలాధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లైన్స్ సేవా భవనం నందు డాక్టర్ రజిని ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు . ఈ శిబిరంలో 120 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మధుమేహ వ్యాధి నివారణ కు ఉచితంగా మందులు పంపిణీ చేస నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి, పెరుమాళు కార్యదర్శి చలసాని శ్రీధర్, లయన్ క్లబ్ సీనియర్ సభ్యులు చాపరాల బాలాజీ , మూల్పూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ధాన్యం బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించకపోతే రాబోయే ఎన్నికలలో రైతులు, కౌలు రైతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఏపీ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె శివ నాగేంద్రం, పంచకర్ల రంగారావు అన్నారు. ఆదివారం ఉయ్యూరులో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు రెండు నెలలుగా ధాన్యం డబ్బులు రావడం లేదని, కష్ణాజిల్లాలో ఇప్పటివరకు 15,366 మందికి 302 కోట్లు పెండింగ్ బకాయిలు ఉన్నాయని, ఆరు కాలము ఎండనక, వాననక, ప్రకతి వైపరీత్యాలను ఎదుర్కొని, పంటకు పెట్టుబడి పెట్టి, ఆర్‌బికే ల ద్వారా ధాన్యం అమ్మితే, రెండు నెలలుగా డబ్బులు రాలేదని, ఈ ప్రభుత్వం విత్తనం నుండి, పంట కొనుగోలు వరకు బాధ్యత తీసుకొని రైతులను ఆదుకుంటామని వట్టి మాటలు చెప్పటమే గాని, చాతలలో చూపించడం లేదని విమర్శించారు. ప్రజల కోసం రోజూ బటన్లు నొక్కె ముఖ్యమంత్రి కి, రైతుల ధాన్యం బకాయిల బటన్లు నొక్కటానికి చేతులు రావటం లేదని, అందువలన ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే బటన్ నొక్కటానికి రైతులు, కౌలు రైతులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం బకాయిలు రైతుల ఖాతాలలో జమ చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం ఉయ్యూరు మండల అధ్యక్షులు నెమ్మాది కనకారావు తది తరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కౌలు రైతు సంఘం నాయకులు

మహిళలకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఏజీఅండ్‌ఎస్‌ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్టసేవలందించే వారితోపాటు ఉద్యోగవిధి నిర్వహణలో ఉన్నతాధికారులనుంచి ప్రశంశా పత్రాలు అందుకున్న పలువురు మహిళలు, సీనియర్ వాకర్లను కళాశాల ఆవరణలో ఆదివారం ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్ అధ్యక్షతన జరిగిన ఈకార్య క్రమంలో పలువురు మహిళా శక్తిని కొనియాడారు. మాతమూర్తి, భార్య, సోదరిగా మహిళ సేవలు ఎనలేనివన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతూ మహిళా శక్తి తిరుగులేని శక్తిగా నిరూపిస్తున్నారని ప్రస్తుతించారు. వివిధ రంగాల్లో ఎందరో మహిళలు పేరు ప్రఖ్యాతులు గడి స్తున్నారని మహిళా దినోత్సవం సందర్భంగా కొందరినైనా సత్కరించాలన్న ఉద్దేశంతో ఈకార్యక్రమం ఏర్పాటు చేశామని కార్యదర్శి పూర్ణచంద్రరావు అన్నారు. దండమూడి మాధురీరాణి, పొగిరి లలిత, మరీదు శివపార్వతి, రమ్య, పాలడులక్ష్మి, సుదా పద్మజల ను సీనియర్ వైద్యురాలు కస్తూరి, వాకర్స్ సభ్యులు సత్కరించారు. అసోసియేషన్ గౌర వ అధ్యక్షుడు నూకల సాంబశివరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, వూర కిషోర్, జూ నియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్ తదితరులు పాల్గొని సన్మాన గ్రహీతలకు శు భాకాంక్షలు తెలియజేశారు.



మహిళలను సత్కరిస్తున్న ఏజీఅండ్‌ఎస్‌ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్

మచిలీపట్నంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మచిలీపట్నం మండలం లోని నవీన్ మిట్టల్ కాలనీ శ్రీనివాస్ నగర్, మేకవాని కాలనీ, గొపువానిపాలెంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకష్ణతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకష్ణ, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొనకళ్ళ జగన్నాథరావు, తెలుగుదేశం , జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆది వారం ఉమ్మడి జిల్లాల నుండి సుమారు 10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసినట్లు దేవస్థానం పాలకమండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.



మరోసారి బిజెపి వస్తే దేశానికి ప్రమాదం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్

ప్రజాశక్తి-గన్నవరం: మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి ప్రమాదకరమని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ హెచ్చరించారు. ఆదివారం గన్నవరం అట్లూరి శ్రీమన్నారాయణ మీటింగ్ హాలులో సిపిఎం నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులతో విస్తత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజఫర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో సిపిఎం పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్, సిపిఐతో పాటు కలిసొచ్చే పార్టీలతో ముందుకు వెళ్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో ఓటర్లను విపరీతంగా ప్రలోభాలకు గురి చేసి గెలుపొందాలని వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. ఓటర్లను చైతన్యపరిచి బిజెపి దాని మద్దతు పార్టీల ఓటమికి ప్రతిఒక్కరూ ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు, రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని, దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్

వెళ్లిపోతుందని తెలిపారు. విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లను పెట్టి సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను బిజెపి మేనేజ్ చేస్తుందని చెప్పారు. ఎన్నికల అధికారి రాజీనామా చేయడమే అందుకు నిదర్శనం అన్నారు. ఈ సమావేశానికి అనుమోలు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా నాయకులు కె.వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జర్నలిస్టుల ఇళ్లస్థలాలపై కలెక్టర్‌కు వినతి

విజయవాడ: ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం జర్నలిస్టులకు వెంటనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇళ్లస్థలాలకు దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులంతా 11వ తేదీ ఉదయం 9 గంటలకు బాపు మ్యూజియం సమీపంలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్‌కు కూడా వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

కార్పొరేట్ రాజకీయాలతో విలువలు పతనం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల అనంతరం మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ హుందాగా నడిచిందని, విలువల ఆధారంగా రాజకీయాలు ఉండేవని, కానీ 1990 తర్వాత బడా వ్యాపారస్తుల ప్రవేశంతో మన రాజకీయ వ్యవస్థలో ధన ప్రభావం తీవ్రమైందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'కార్పొరేట్ రాజకీయాలు - రాజకీయ విలువలు' అనే అంశంపై స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఆదివారం స్టడీ సర్కిల్ మధ్య తరగతి ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ వి.వి.కె.సురేష్ అధ్యక్షతన జరిగింది. లక్ష్మణరావు మాట్లాడుతూ చట్టసభల గౌరవ, ప్రతిష్టలు క్రమంగా దిగజారుతున్నాయని, సవివర చర్చలు జరపకుండానే ఏకపక్షంగా చట్టాలు చేస్తున్నారన్నారు. పండిట్ నెహ్రూ, హీరేన్ ముఖర్జీ, రామ్‌మనోహర్ లోహియా, పుచ్చలపల్లి సుందరయ్య వంటి రాజకీయ ఉద్ధండులు పార్లమెంటు సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, విలువలను పాటించేవారని చెప్పారు. మత, కుల, ధన ప్రభావ ఫలితంగా ప్రస్తుత రాజకీయరంగం పూర్తిగా కలుషితమై పోయిందని, పార్టీ ఫిరాయింపులకు అడ్డుగోడల్లేవని, ప్రధాన రాజకీయ పార్టీల్లో అంకిత భావంతో కష్టపడి పనిచేస్తున్న అనేక మంది నాయకులకు, కార్యకర్తలకు ఏమాత్రమూ గుర్తింపు ఉండట్లేదని అన్నారు. డబ్బు సంచులతో అకస్మాత్తుగా దిగుతున్నవారు, ఫిరాయింపుదారులు అత్యంత సులువుగా టికెట్లు దక్కించుకుంటున్నారని అన్నారు. రాజకీయాల్లో చేరి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలిగిన సామాన్యులకు, మేధావులకు తలుపులు మూసుకు పోయాయని తెలిపారు. ప్రజల చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాలని, దామాషా ఎన్నికల విధానం సరైన పరిష్కారం, రాజకీయ పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యం, నిబంధనలు పాటించేలా రాజ్యాంగ సవరణ కూడ తక్షణ అవసరమని చెప్పారు.

హామీలన్నీ అమలు : అవినాష్

ప్రజాశక్తి-విజయవాడ: జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలే మహారాణులు అని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి గతంలో తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేనిఫెస్టో లో పొందుపరచి నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలు అమలు పరచిన జగన్ ప్రభుత్వమన్నారు. మహిళలకు అనేక పథకాలే కాక రాజకీయ పదవులు జగన్ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ 5సంత్సరల కాలంగా జగన్ అమలు పరుస్తున్నారన్నారు.ఎన్నికల సమయంలో టీడీపీ, జనసెనా నేతలు అబద్ధపు హామీలతో ప్రజలకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ



మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, వైసిపి నాయకులు కడియాల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్.డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 9.30 గంటలకు స్పందన కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పొంచి ఉన్న ముప్పు

- కృష్ణాజిల్లాలో వాల్టా చట్టం ఉల్లంఘన
- కృష్ణానదిలో విచ్చలవిడిగా ఇసుక, బుసక తవ్వకాలు
- నదీతీరంలో అడుగంటుతున్న భూగర్భ జలాలు
- నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక ర్యాంపుల గుర్తింపునకు త్వరలో సర్వే

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

వాల్టా చట్టాన్ని పరిగణనలోకి తీసుకుని నదీ పరివాహక ప్రాంతాల్లో ర్యాంపుల్లో ఇసుక తవ్వకాలకు అనుమతి ఇస్తారు. అనుమతించిన ర్యాంపులోనూ ఈ చట్టం ప్రకారం ఇసుక, బుసకలు మూడు అడుగులకు మించకుండా తవ్వకాలు జరపాలి. ర్యాంపుల్లో వాహనాలను మనుషులతో లోడింగ్ జరిపితేనే ఈ పరిమాణంలో తవ్వకాలు సాధ్యం అవుతాయి. ఘంటసాల మండలం శ్రీకాకుళం పరిధిలోని ముదిరాజుల సొసైటీ లంక, ఎస్‌సి సొసైటీ లంక భూముల్లో, మండలం కేంద్రం తోట్లవల్లూరు వల్లూరుపాలెం తదితర ప్రాంతాల్లో భారీ పొక్లెయిన్లతో 25 అడుగుల లోతు వరకు ఇసుక, బుసక తవ్వకాలు జరిపారు. దీంతో ఈ ప్రాంతంలో నీటి వనరులపై దీని ప్రభావం పడింది. శ్రీకాకుళం-గాజుల్లంక మధ్య పాయలో నడిచే నదీ జలాలు ఇసుక, బుసక తవ్వడంతో కరకట్ట ప్రాంతానికి సమీపంగా ప్రవహిస్తున్నాయి. నదికి వరదలు సంభవిస్తే సమీపంలోని వ్యవసాయ భూములు కోతకు గురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నీటి వనరులపై ప్రభావం

కృష్ణాజిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 59 ఫీజో మీటర్ల ద్వారా భూగర్భ జలవనరుల శాఖ భూగర్భ జల మట్టాలను ఎప్పటికప్పుడు లెక్కగడుతుంది. 2023 ఫిబ్రవరి చివరి నాటికి భూగర్భజలాలు 7.23 మీటర్లు అడుగుకు చేరాయి. ఈ ఏడాది ఫిబ్రవరి చిరి ˆనాటికి 7.46 మీటర్ల అడుగుకు చేరాయి. ఘంటసాల మండలం శ్రీకాకుళంలో 9.66 మీటర్లకు చేరింది. పరిసర ప్రాంత గ్రామాల్లో సాధారణ కొట్టుడు పంపుల్లో నీరు రావడం లేదు. తాగునీటికి కటకటగా మారింది. శ్రీకాకుళం గ్రామ పంచాయతీలోని 25 సాధారణ హ్యాండ్ పంపులు 20 తొలగించి కొత్తగా డబ్బా పంపులు ఏర్పాటు చేశారు. ఒక్కో పంపుకు పంచాయతీ నిధులు రూ.1.50 లక్షలు చొప్పున రూ. 30 లక్షలు పంపుల కోసం ఖర్చు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే వ్యవసాయ అవసరాలకు సాధారణగా ఉపయోగించే విద్యుత్ పంపుసెట్లను మార్చి వేశారు. భూగర్భంపైన ఉండే మోటర్లు నీటిని తోడలేకపోవడంతో సబ్ మెర్సిబుల్ మోటర్లు ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు సబ్‌మెర్సిబుల్ మోటర్లు నీరు తోడే సమయంలో పంచాయతీ ఏర్పాటు చేసిన డబ్బా పంపులు మొరాయిస్తున్నాయి. వ్యవసాయ మోటర్లకు విద్యుత్ సరఫరా నిలిచినప్పుడు మాత్రమే పంపుల్లో నీరు బయటకు వస్తోంది.

బాపులపాడులో అత్యధికం

గతేడాదితో పోల్చితే భూగర్భ జలాలు 0.23 మీటర్లు లోతుకు వెళ్లాయి. కృష్ణాజిల్లాలో అత్యధికంగా బాపులపాడు మండలం మడిచర్లలో 52.90 మీటర్లకు (158.7 అడుగుల) అడుగుకు వెళ్లాయి. మెట్ట ప్రాంతం మడిచర్ల, మల్లవల్లి తదితర ప్రాంతాల్లో వేసవిలో భూగర్భ జలాల సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రాంతానికి తాగునీటి సరఫరాకు జిల్లా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

ఉప్పునీరు చొచ్చుకు వచ్చే ప్రమాదం

నదీ గర్భంలోని భూగర్భపాయలు (పెలో ఛానల్స్) సముద్ర వరకు విస్తరించి ఉంటాయి. ఎత్తున ఉండే నదీ ప్రాంతాల్లోని భూగర్భ జల మట్టాలు తగ్గిపోతే సముద్ర తీరంలోని నీరు భూగర్భంలోకి ఎదురు ప్రవహిస్తుంది. దీంతో పలు ప్రాంతాల్లో భూగర్భంలోని మంచినీరు ఉప్పులుగా మారిపోయే ప్రమాదం ఉంది. దీని నివారణకు ప్రకాశం బ్యారేజీ దిగువన చోడవరం, బండికోళ్లలంక వద్ద మరో రెండు బ్యారేజీలకు ప్రతిపాదనలు పంపినా ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో ఇసుక, బుసక రవాణా నియంత్రించి భూగర్భ జలాల్లోకి ఉప్పునీరు చొచ్చుకు రాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఇసుక ర్యాంపులపై సర్వే

కృష్ణాజిల్లాలో ర్యాంపులకు ఇచ్చిన గడువు ముగియడంతో ప్రస్తుతం ఇసుక రవాణా ఆగిపోయింది. నూతనంగా ఇసుక ర్యాంపులను కేటాయించేందుకు సర్వే చేయడానికి జిల్లా అధికారులు సిద్ధం అవుతున్నారు. భూగర్భ జలవనరులశాఖ, జలవనరులశాఖ, రెవెన్యూ, ఆర్ డబ్ల్యూఎస్, మైనింగ్ తదితర శాఖలు సర్వే నిర్వహించనున్నాయి. జిల్లాలోని రీచ్‌ల్లో ఇసుక పరిమాణం ఎంత ఉంది? ఎంత వరకు అవసరాలకు వినియోగించు కోవచ్చు... ఇసుక రీచ్‌లకు సరిహద్దులు నిర్ణయించడం, గతంలో ఉన్న తాగునీటి పథకాలకు, ఇతర తాగునీటి వనరులకు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తదితర అంశాలను సర్వేలో పరిగణనలోకి తీసుకోనున్నారు.

మొదటిపేజీ తరువాయి

అవకాశవాదులను ఓడించండి

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిందని అన్నారు. అవినీతి వైసిపి ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు బిజెపి మద్దతిచ్చిందని, అటువంటి వైసిపి నేడు గద్దె దించుతామని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చెప్పడం మోసపూరితమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, లౌకికపార్టీలను బలపరచాలని, అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాల్యాద్రి, బి.రమణారావు, కె.దుర్గారావు, మూర్తి, మురహరి, సన్యాసిరావు, రసూల్, ఫాతిమా, సోమేశ్వరం, వెంకటేశ్వరరావు, గోపినాయక్ తదితరులు పాల్గొన్నారు.

జెజెఎం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు

వర్క్సను ఎగ్జిక్యూటివ్ చేయాలి. అయితే ఇప్పటి వరకు జరిగిన వర్క్సకు మంజూరు అయిన నిధులు రూ.30 కోట్లు. మరో రూ.8 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రశ్న: ఇప్పటి వరకు బిగించిన హౌస్ ట్యాప్‌లెన్ని, ఇంకా జరగాల్సిన బ్యాలెన్స్ పని ఎంత ఉంది?

59.71 శాతం హౌస్‌లకు ట్యాప్‌లు వేయించగా, మరో 40 శాతం బ్యాలెన్స్ వర్క్సను చేయించాలి. జిల్లాలోని 27 గ్రామాల్లో నూరు శాతం ట్యాప్‌లు వేయించిన పరిస్థితి కూడా ఉంది. 286 పంచాయతీల్లో వర్క్స ప్రారంభం కాగా, 176 పంచాయతీల్లో పనులు పురోగతిలో ఉన్నాయి.

మండుతున్న కూరగాయ ధరలు

ప్రజాశక్తి-గన్నవరం : నెల రోజులుగా గన్నవరం మార్కెట్లో కూరగాయల ధరలు మోత మోగిస్తుండటంతో జనాలు కంగారు వడుతున్నారు. చిక్కుడు, పచ్చిమిర్చి, కొత్తిమీర ఎన్నడూ లేని విధంగా పెరిగాయని అంటున్నారు. కూరగాయలను దిగుమతి చేసుకోవడం వల్లే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాటా కిలో రూ.40, పచ్చిమిర్చి కేజీ 120, కొత్తిమీర కట్ట రూ.30 ధర పలుకుతున్నాయి. మిగతా కూర గాయలు కిలో రూ.40 నుంచి రూ.60 వరకు ధరలు ఉండటంతో విని యోగదారులు ఆందోళన చెందుతున్నారు. టామాటాలు కడవ, మైసూర్, అనంతపురం నుంచి వస్తుంటాయని, అక్కడ వంట దెబ్బతినడంతో దిగుమతి లేకుండా పోయిందని వ్యాపారులు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి విజయవాడకు వస్తుం డగా, అక్కడ నుంచి తాము తెచ్చుకుని విక్రయిస్తున్నట్లు తెలిపారు. గన్నవరం నుంచి టమాటా వస్తుంది. విజయవాడ మార్కెట్లో రేట్లు పెరగడంతో గన్నవరంలో పెంచాల్సి వస్తుందని చెబుతున్నారు. పచ్చిమిర్చి రేటు గత నెల రోజుల నుంచి పెరుగుతూనే ఉంటుంది. హెూటళ్లలో వచ్చిమిర్చి చెట్నీ చేయడం మానేసి ఎండుమిచ్చితో చట్నీ చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొత్తిమీర కట్ట ధర కూడా అమాంతం పెరిగిపోవడంతో దానికి కొనడానికి జనాలు ఆలోచిస్తున్నారు. గన్నవరం మండలంలోని మెట్ట గ్రామాలైన పురుషోత్తపట్నం, వెంకటనరసింహాపురం, కేసరపల్లి, బిబిగూడెం, గోపవరపుగూడెం ఏరియాలో టమాట, బెండ సాగు చేస్తారు. ఈఏడాడి గన్నవరం నుంచే కూరగాయలు అందుబాటులోకి వస్తున్నాయి.



రేట్లు తగ్గుతాయని ఆశిస్తున్న వారికి నిరాశే మిగిలింది. ధరలు తగ్గలేదు. పచ్చిమిర్చి హనుమాన్ జంక్షన్ ప్రాంతాల్లో వివరీతంగా వేసారని, మరో పదిరోజుల్లో మార్కెట్లోకి వస్తుందని వ్యాపారులు తెలి పారు. మిర్చి అందుబాటులోకి వస్తే రేట్లు తగ్గుతాయని అంటున్నారు. ఏదేమైనా ప్రస్తుతం కూరగాయల ధరలు జనాల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పాలి.

జానపద సమ్మేళనం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక సత్యనా రాయణ పురంలోని ఉపద్రష్ట వారి సత్రంలో ఆదివారం సంస్కృత భారతి ఆద్వర్యంలో కృష్ణా జనపద సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ బాలకేంద్ర ప్రముఖులు ఉపద్రష్ట అరుణశ్రీ, శ్రీ నారాయణం శ్రీనివాస మూర్తిలు మాట్లాడుతూ సంస్కృతం నేర్చుకోవటం వల్ల హిందీ, తెలుగు తదితర భాషలు సులభంగా అర్ధమౌతాయన్నారు. జిల్లా స్థాయిలో జరిగే ఈ తరహా జనసద సమ్మేళనాలు సంస్కృత భాష వ్యాప్తికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతంలో నేర్చుకున్న గీతాలు, గేయాలు, రచనలు, ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్కృత భారతి, గుడివాడ శాఖ అధ్యక్షులు ఉపద్రష్ట రామస్వామిశాస్త్రి, కార్యదర్శి పోపూరి శ్యామసుందర్, కార్యకర్తలు ఎస్.సూర్య కుమారి, కామినేని విజయ, చింతా లక్ష్మి, బాల బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీలోకి భారీ స్థాయిలో వలసలు కొనసాగుతున్నాయి. గన్నవరంతో పాటు పురుషోత్తపట్నం, అప్పారావుపేట, నాగవరప్పాడు, అత్కూరు, గారపాడు, పొట్టుపాడు గ్రామాలకు చెందిన 500 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రసాదంపాడులోని విజయవాడ రూరల్ మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీలో చేరారు. వారికి గన్నవరం నియోజకవర్గ టీడీపీ-జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన యార్లగడ్డ వెంకట్రావు టి.డి.పి విధానాలకు ఆకర్షితులై అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు గరికపాటి శివ శెంకర్, టీడీపీ రైతు సంఘం నాయకులు కొండేటి కొండ, కొండేటి వెంకటేశ్వరావు, ఆళ్ళ హనుక్, మున్న రామ కష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని గాలిగోపురం వద్ద సైబర్ జోన్ కంప్యూటర్ సెంటర్ లో గత ఏడాది నవంబర్ 11వ తేదీ నుండి ఉచితంగా ఆరు వారాలపాటు స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణలో కేంద్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన సర్టిఫికెట్లను కంప్యూటర్ శిక్షణ పొందిన వారికి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ఆదివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ స్వామి వివేకానంద సేవా సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు కంప్యూటర్లో శిక్షణ ఇవ్వడం ద్వారా మెరుగైన



ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైబర్ జోన్ వ్యవస్థాపకులు జెట్టి చలం ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, సైబర్ జోన్ నిర్వాహకులు బి సా బత్తిన కష్ణ లీల తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : సిఐ



ప్రజాశక్తి - రెడ్డిగూడెం :రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని మైలవరం సర్కిల్ ఇనస్పెక్టర్ కిషోర్ బాబు కోరారు. వాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కృషి చేస్తామని మైలవరం సిఐ కె కిషోర్ బాబు అన్నారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు మరియు పోలీస్ సిబ్బందితో సీఐ కిషోర్ బాబు పర్యవేక్షణలో ఎస్సై గోవింద్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లలో నమ్మకం కలిగించడానికి, ప్రశాంతమైన వాతావరణం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ అనేది విధి నిర్వహణలో ఒక భాగమని ఓటర్లలో ముఖ్యంగా నమ్మకాన్ని కలిగించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడం పోలీసుల బాధ్యత అన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రతి ఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఎన్నికల వేళ ప్రజలకు, ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు . రెడ్డిగూడెం పోలీస్ సిబ్బంది, సి ఐ యస్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-కంచికచర్ల : పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు టిడిపి ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ అందజేశారు. కంచికచర్ల లో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే 50 మంది విద్యార్థులకు స్థానిక టిడిపి నాయకులు బర్రె శంకర్రావు సహకారం తో పరీక్ష మెటీరియల్ ను స్థానిక అంబేద్కర్ భవన్లో ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అల్లాడి కోటేశ్వరరావు, నాయకులు



పరీక్ష మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

తాడపనేని లక్ష్మణరావు, గుత్తా రత్నం, వేమా వెంకట్రావు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కూటమితో వైసిపిలో ప్రకంపనలు : కొనకళ్ల



మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : 2024 ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన, బిజెపిల కలయక చారిత్రాత్మకమైనదని ఈ కూటమిని పార్టీ సభ్యులు అందరం స్వాగతిస్తున్నామని టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో నారాయణరావు కూటమి ఆవశ్యకతను వివరించారు. మూడు పార్టీలు కలిసిన వెంటనే వైసీపీలో ప్రకంపనలు వచ్చి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ముగ్గురు కలయిక వల్ల వైసీపీలో ఆందోళన కలిగి సజ్జల, విజయసాయిరెడ్డి, అంబటి, కొడాలి నాని, పేర్ని నాని, రోజా లాంటివారు సంధి పేలాపనులు పేలుతున్నారన్నారు. ఏది ఏమైనా వార్ వన్ సైడ్ గానే ఉంటుందని దాన్ని ఎవరు ఆపలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో నెట్టబడిందని, అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చబడిందని, ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఇంత ఘోరంగా ఆర్థిక సంక్షోభంలో నెట్టలేదన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జగన్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర అప్పుల కోసం తప్ప ప్రజల ప్రయోజనాల కోసం ఏనాడూ కూడా ప్రయత్నం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య), మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, యార్లగడ్డ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నిరసనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కంకిపాడు : ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్‌బిఐ శాఖల వద్ద నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేళ్లలో విక్రయించిన బాండ్లు, వాటిని కొనుగోలు చేసిన వారికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని మార్చి 6లోగా ఎన్నికల కమిషన్‌కు బ్యాంకు అందించాలని, మార్చి 13లోగా ఈసీ వివరాలను వెల్లడించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బీఐ విఫలమైందని, కనుక బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వంతెన లాకులు అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి మోపిదేవి : మండల పరిధిలోని వేలాది ఎకరాల రైతులు తమ పొలాల్లో మురుగునీరు తరలించే అయోధ్య లాకులు పూర్తిగా పాడైపోయి ముంపు నీటిని బయటకు తరలించే పరిస్థితి లేకపోవడంతో ఈ వేసవికాలం యుద్ధ ప్రాతిపదికన కొత్త వంతెన నిర్మించి లాకులు ఏర్పాటు చేయాలని మోపిదేవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోసూరు రామాంజనేయులు డిమాండ్ చేశారు. పెదకళ్ళేపల్లి అడపవారిపాలెం మేళ్లమర్తి లంక రైతులు తమ పొలాల్లో మురుగునీరు పోక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధిక వర్షాలు కురిసినప్పుడు తుఫానులు వాయుగుండాల అప్పుడు పై పొలాల్లోని మురుగు నీరు అంతా బయటికి పోయే దారి లేక రైతుల నష్టపోతున్న పరిస్థితి నుంచి విముక్తి కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. దాదాపు 40 ఏళ్ల కిందట నిర్మించిన లాకులు వంతెన శిథిలమై రైతుల పాలిట శాపంగా మారాయనీ, ఈ వేసవి సీజన్ లో పనులు చేసి రైతులు వచ్చే ఖరీఫ్ సీజన్ కు ధైర్యంగా పంటలు వేసుకునేలా వంతెన లాకులు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

యార్లగడ్డ లక్ష్మి నియామకం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం నూతన పాలకవర్గ సభ్యురాలుగా యార్లగడ్డ లక్ష్మి నియమితులయ్యారని, ఉత్తర్వులు అందినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు తెలిపారు. 9 మంది సభ్యులకు గాను 8 మందితో పాలకవర్గ సభ్యులతో నిర్వహణ కొనసాగుతోంది. వేమవరం గ్రామానికి చెందిన యార్లగడ్డ లక్ష్మి నియామకంతో 9 మంది సభ్యులు నియామకం జరిగిందని ఆయన తెలిపారు.

పాలాభిషేకం

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి పామర్రు నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు మండల బీసీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి, బీసీ విభాగం మండల నేత మసిముక్కు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, దానబోయిన వెంకటనారాయణ, జాజుల రమేష్, కొడాలి అశోక్, మలినేని వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలలోని చలివేంద్ర పాలెంలో చలసాని ఛారిటబుల్ ట్రస్ట్, అరుణ్ ప్రసాద్, చలసాని భయ నిరంజన్ రావు, చలసాని వెంకటేశ్వరరావు, సురేష్, చలసాని అరుణ్ ప్రసాద్ స్నేహితులు 10వేల చొప్పున ఇద్దరు వ్యక్తులకు, ఐదుగురికి ఒక్కొక్కరికి 5 వేల చొప్పున మొత్తం 45 వేలును అందించారు. ఎంపీటీసీ సభ్యులు, గోవింద్, శ్రీనివాసరావు, ట్రస్టు సభ్యులు రతన్ బాబు, దేవినేని మురళి, శివయ్య పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యే మార్వాడి యూనివర్సిటీ లక్ష్యం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌కు చెందిన మార్వాడి యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్వాడి యూనివర్సిటీ ట్రస్టీ ధ్రువ్ మార్వాడి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మార్వాడి యూనివర్సిటీ ప్రాంతీయ కార్యాలయాలు ప్రారంభిస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య మంచి ప్లేస్‌మెంట్స్ అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ధ్రువ్ మార్వాడి తెలిపారు. డాక్టర్ మృణాల్ మాట్లాడుతూ 12 వేల మంది పైగా శిక్షణ ఎప్లస్ గవర్నమెంట్ ఆఫ్ గుజరాత్ టాఫ్ 5వరల్డ్ క్లాస్ ప్రపంచ స్థాయిలో ఫ్యాకల్టీ ఉందన్నారు. విద్యార్థులకు యోగా కూడ నేర్పిస్తున్నామన్నారు. 80 శాతం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్లేస్ మేంట్ సాధించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో విజయవాడలో యునివర్సిటీ ప్రాంతీయ ఆఫీసు ఏర్పాటు చేశామన్నారు. గుజరాత్‌లో ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విధ్య అందించడంలో మార్వడి గ్రూప్ ముందుంటారని అన్నారు. మంచి ఆహారం, ఎడ్యుకేషన్, ఇఫ్రా స్ట్రేక్చర్ ఉందన్నారు. మార్వాడీ యునివర్సిటీ సందర్శించాలని కోరారు. అక్షర



ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మార్వాడీ యునివర్సిటీ ఆంధ్ర తెలంగాణ క్వాలిటీ ఎడ్యుకేషన్ కోరుకుంటారని అన్నారు. 5 స్టార్ రేటింగ్‌తో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దేశంలో మంచి పేరు తెచ్చుకుందన్నారు. 53 దేశాల్లో మార్వాడి గ్రూప్‌లు ఉన్నాయన్నారు. నాణ్యమైన ట్రైనింగ్ ఫ్యాకల్టీ కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్వాడీ యూనివర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ కన్యాపురి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల నుండి ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఆర్ చెస్ అకాడమీ నూతన శాఖ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : చెస్ ఆడటం వల్ల విద్యార్థులలో విజ్ఞానంతో పాటు వికాసం, వ్యక్తిత్వం పెరుగుతాయని ఎస్.ఆర్.ఆర్. చెస్ కోచింగ్ అకాడమి డైరెక్టర్ రేణుక పోల్ దాస్, ప్రెసిడెంట్ జె.సౌజన్య అన్నారు. నగరంలోనే ఎంతో ప్రముఖమైన ఎస్.ఆర్.ఆర్. చెస్ అకాడమి నూతన బ్రాంచిని భవానీపురంలో ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర స్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేణుక, సౌజన్య మాట్లాడుతూ రానున్న వేసవి సందర్భంగా విద్యార్థులకు చెస్ క్రీడలో చక్కటి శిక్షణ ఇవ్వడంతో పాటు మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో చెస్ అకాడమిని ప్రారంభించారన్నారు. పరిసర ప్రాంత వాసులు, ముఖ్యంగా విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చెస్‌లో శిక్షణ తీసుకోవాలన్నారు. విజయవాడకు చెస్ క్రీడకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విజయవాడ నుండి చెస్‌లో అంతర్జాతీయ స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ ఎంతో మంది రాణిస్తున్నారని, అన్నారు. బ్రాంచి ప్రారంభం సందర్భంగా



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఫిజకల్లీ హ్యాండీకాప్ విద్యార్థులకు ఉచితంగా చెస్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన చెస్ పోటీలలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. టోర్నమెంట్‌లో నిషిత ప్రథమ స్థానం సాధించగా, వరుసగా దివిషా, మీనల్, రుషి, గోకుల్‌లు తరువాతి స్థానాలు సాధించారు.

గ్లకోమాపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నగర ప్రముఖులు, ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తాడిగడపలోని ఆసుపత్రి వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ సెంటర్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మయంకా రాయ్ మాట్లాడుతూ గ్లకోమాను ముందుగా గుర్తించి నివారించేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈఏడాది కూడా గ్లకోమాపై విస్తృతస్థాయి ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్లకోమా వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. గ్లకోమా అనేది కంటి ఒత్తిడి సంబంధిత దృష్టిలోపం కలిగించే వ్యాధి అన్నారు. కొన్ని రకాల వ్యాధులకు దీర్ఘకాలం పాటు స్టెరాయిడ్స్ వాడకం వల్ల కంటి లోపల ఒత్తిడి పెరిగి,



దృష్టిలోపం వచ్చే అవకాశం ఉందన్నారు. 2040 నాటికి గ్లకోమా వ్యాధితో బాధపడే వారి సంఖ్య 76 మిలియన్ల నుండి 111.8 మిలియన్లకు పెరగవచ్చని అన్నారు. ఈ ఏడాది వారోత్సవాలు స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమా అనే అంశంపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో సంస్థ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ వాసన్ ఐ కేర్ వారు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో 196 మంది కంటి సమస్యలు ఉన్న వారు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని విజయవాడ వాసన్ ఐ కేర్‌కి సిఫార్సు చేసి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. రెడ్డిగూడెం మండల అధ్యక్షులు



కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చాపలమడుగు కాంతారావు నాయకులు పాముల పాటి సుందరరామిరెడ్డి, తోట క్రాంతిబాబు, కొండపల్లి మణికంఠ, రామకృష్ణ, సుభాని, పడిశాల జనసేన నాయకులు పాల్గొన్నారు.

పాలిక్యాబ్ మాక్సిమా గ్రీన్ వైర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా మాక్సిమా ప్లస్ గ్రీన్ వైర్‌ను మార్కెట్లోకి ఆవిష్కరించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ కె.హరనాథ్ తెలిపారు. నగరంలోని ఓహోటల్‌లో ఆదివారం నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు పాలిక్యాబ్ సంస్థ ఎప్పటికపుడు జాగ్రత్తలు తీసుకుంటూ నూతన ఉత్పత్తులను తీసుకువస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎక్స్‌ట్రా సేఫ్ పాలిక్యాబ్ మాక్సిమా ప్లస్ వైర్‌ను సరికొత్తగా రూపొందించినట్లు తెలిపారు. వినియోగదారుల సంబంధించి భద్రతకు ప్రధాన్యత వహిస్తూ తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు.



ఓట్ ఫర్ ఒపిఎస్ వాల్ పెయింటింగ్ ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : ఓట్ ఫర్ ఒపిఎస్ వాల్ పెయింటింగ్ కార్యక్రమం ఆదివారం నందిగామలో ప్రారంభించారు. యుటిఎఫ్ నందిగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, జిల్లా కార్యదర్శి బి.రమణయ్య, నందిగామ మండల అధ్యక్షులు బెనర్జీ, చందర్లపాడు మండలం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.



కళ్యాణం చేస్తున్న అర్చక స్వాములు

సంగమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - నందిగామ : దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయ మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ తిరణాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ఇఒ వాసిరెడ్డి గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ కనకాల వెంకటేశ్వరావు ధర్మకర్తల మండలి సభ్యుల పర్యవేక్షణలో మహాశివరాత్రి పర్వదినాన అర్ధరాత్రి లింగోద్భావ సమయంలో ఆలయ ప్రాంగణం పూలతో అలంకరించారు. కళ్యాణ వేదికపై ఆలయ అర్చక స్వాముల దామలూరు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం రుద్రహోమం పార్వతి అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరిగాయి.



పలు సంఘాల నాయకులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

సొంత నిధులతో భవనాల నిర్మాణం: ఎంఎల్‌సి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం లో కుల సంఘాలు, పలు యూనియన్లకు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాల కోసం సొంత నిధులతో స్థలాలను కేటాయిస్తున్నామని ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో రజక, నాయి బ్రాహ్మణ, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ కుల సంఘాల పెద్దలతో ఆర్ఎంపి డాక్టర్స్ యూనియన్ - ఫొటోగ్రాఫర్స్ యూనియన్ కమిటీ అధ్యక్షులు, సభ్యులతో ప్రత్యేకంగా డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడారు. శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్స్ భవన నిర్మాణాలకు ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు సొంత నిధులతో స్థలాన్ని కొనుగోలు చేసి మరి.. అందజేయడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. కుల సంఘాలకు శాశ్వతంగా ఒక ఆస్తి ఉండేలా.. ఆయా కుల సంఘాల పేరిట భవన్ ఏర్పాటు అయ్యేలా ఆలోచన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కనకాచారి

బిసిలకు ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : టిడిపి, జనసేన, బిజెపిల కలయికతో బిసి సాధికార కమిటీ కింద బిసిలకు మంచి గుర్తింపు ఇచ్చిందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ సమావేశాన్ని డాక్టర్ చింతాడ బ్రహ్మానందరావు నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. బిసిలకు కార్పొరేషన్, బిసిఎ కులస్తులకు ఒక ఎంఎల్‌సి ఇస్తామన్నా టిడిపి హయాంలో బీసీలకు కావాల్సిన పది ఎకరాల భూమిలో ఒక ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ కనకాచారి అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో విశ్వబ్రాహ్మణులకు చేతి వత్తిదారులకు స్వర్ణకారులకు అనేక రకాల పరికరాలు అందించిన ఘనత ప్రభుత్వానికి దొరుకుతుందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గోడి నరసింహచారి అన్నారు. బిసి ప్రాతిపదికన తమకు మాకు ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసినందుకుగాను సుమారు 15 నుండి 20 లక్షల మంది విశ్వబ్రాహ్మణులు టిడిపికి మద్దతునిస్తూ రానున్న ఎన్నికల్లో వైసీపీని అదా పాతాళానికి తొక్కటమే మా లక్ష్యం అన్నారు.